



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
అక్టోబరు 11, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 6 | వెల 4/-


## టీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి పోటీ

### అయినా బీజేపీదే గెలుపు: బండి సంజయ్

### కేసీఆర్‌కు భంగపాటు తప్పదు: కిషన్‌రెడ్డి



నల్లగొండ, అక్టోబరు 10 : ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఫాంహౌస్ నుంచి, ప్రగతి భవన్ నుంచి మారుమూల గ్రామమైన లెంకలపల్లికి తీసుకొచ్చిన ఘనత కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిది అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. హామీలు విస్మరించిన కేసీఆర్‌కు గుణపాఠం చెప్పడానికి మునుగోడు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మునుగోడు ఉప ఎన్నిక బీజేపీ అభ్యర్థిగా రాజగోపాల్‌రెడ్డి సోమవారం నామినేషన్ దాఖలు చేసిన అనంతరం చండూరులో ఏర్పాటుచేసిన ర్యాలీనుద్దేశించి ఆయన మాట్లాడారు. తాను హైదరాబాద్ నుంచి చండూరుకు వస్తుంటే అందరి చేతుల్లోనూ బీజేపీ జెండా కనిపిస్తుండగా, టీఆర్ఎస్ కార్యకర్తల చేతుల్లో మాత్రం మందు గ్లాసులు కనిపిస్తున్నాయన్నారు. రాజగోపాల్‌రెడ్డి రాజీనామా చేసిన తర్వాతే గట్టుప్పల్ మండలం వచ్చిందని గుర్తు చేశారు. రాజగోపాల్‌రెడ్డిపై ఈసీకి ఫిర్యాదు చేయడానికి టీఆర్ఎస్ పార్టీకి సిగ్గుండాలని, ఆయన కుటుంబం మొదటి నుంచి కాంట్రాక్టు పనులు చేస్తోందని పేర్కొన్నారు. కేసీఆర్ గతంలో బండి కొనుక్కొని డబ్బులు కట్టకపోవడంతో గుంజుకుపోయారని, అలాంటిది ఇప్పుడు ఆయన విమానాలు కొంటున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, టీఆర్ఎస్, కమ్యూనిస్టులు కలిసి పోటీ చేస్తున్నాయని సంజయ్ ఆరోపించారు. బీజేపీ మాత్రమే సింహంలా ఒంటరిగా పోటీ చేస్తోందని, గుంపులు ఎన్ని కలిసినా గెలిచేది మాత్రం బీజేపీనే అని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. మునుగోడులో కేసీఆర్‌కు భంగపాటు తప్పదన్నారు. తెలంగాణ ఉద్యమకారులెవరూ ఇప్పుడు టీఆర్ఎసలో లేరని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని మంటగలుపుతూ పార్టీ పేరును కూడా మార్చారని విమర్శించారు. కాగా, సీఎం కేసీఆర్ తెలంగాణ రాజపక్సే అని బీజేపీ జాతీయ నాయకుడు వివేక్ వెంకటస్వామి అన్నారు. శ్రీలంకలో ప్రధాని రాజపక్సే అవినీతి సొమ్ముతో విమానాలు కొంటే ప్రజలు బుద్ధి చెప్పారని, తెలంగాణ రాజపక్సే కేసీఆర్‌కు మునుగోడు ప్రజలు సరైన బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు. బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి భారీ ర్యాలీగా వచ్చి నామినేషన్ వేశారు. ఉదయం 10 గంటలకు కుటుంబసభ్యులతో కలిసి మునుగోడులోని క్యాంపు కార్యాలయం నుంచి చండూరుకు బయలుదేరిన రాజగోపాల్‌రెడ్డికి బంగారిగడ్డ వద్ద అభిమానులు, బీజేపీ కార్యకర్తలు పెద్దసంఖ్యలో ఘనస్వాగతం పలికారు. అక్కడినుంచి ఐదు కిలోమీటర్ల దూరంలోని చండూరు వరకు ఓపెన్ టాప్ వాహనంలో వెళ్లగా పెద్దసంఖ్యలో కార్యకర్తలు, నాయకులు ర్యాలీగా వచ్చారు. నామినేషన్ దాఖలు సందర్భంగా వచ్చిన ప్రజలతో చండూరు మండల కేంద్రం కిక్కిరిసిపోయింది. బీజేపీ నేతలు పెద్దసంఖ్యలో రాగా రెండు సెట్లుగా నామినేషన్లు దాఖలు చేశారు.



## తెలంగాణకు రూ. 700 కోట్ల భారీ పెట్టుబడి

హైదరాబాద్ : పారిశ్రామిక రంగంలో దూసుకుపోతున్న తెలంగాణ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి వచ్చింది. ఇండియన్ ఇమ్యునలాజికల్స్ లిమిటెడ్ (IIL) రాష్ట్రంలో రూ. 700 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్టు ప్రకటించింది. హైదబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో కొత్తగా జంతువులకు సంబంధించిన వ్యాక్సిన్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీని నెలకొల్పనున్నట్లు వెల్లడించింది. ఈ విషయాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. ఈ కంపెనీ అందుబాటులోకి వస్తే 750 మందికి ఉపాధి లభించనుంది. ప్రజారోగ్యంతో పాటు జంతువుల ఆరోగ్యం విషయంలో కూడా ప్రపంచ ఆరోగ్య రంగానికి హైదరాబాద్ సహకారం అందిస్తుందన్నారు. ఈ విషయాన్ని తెలియజేసేందుకు సంతోషిస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు.

## బీఎస్పీ అభ్యర్థికి బిసి నేతలరా మద్దతు పలకండి

### బీసీ వాదం కోసమే, బీఎస్పీ అభ్యర్థికి మద్దతు ప్రకటించిన బీసీ రాజ్యాధికార సాధన సమితి

### మిగతా బీసీ సంఘాల గొంతు ఎందుకు మూగ పోయింది

### బీసీ వాదాన్ని గెలిపించేందుకు ఇకనైనా బీసీ నేతలారా కలిసి రండి



యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో బీసీ అభ్యర్థిని నిలబెట్టాలని గుండెలు బాదుకున్న బీసీ నాయకుల్లారా ఎక్కడ పోయారు. బీసీ అభ్యర్థిని నిలబెడితే అత్యంత మెజార్టీతో గెలిపిస్తామని ప్రకటనలు చేసిన బీసీ నాయకులారా ఏమయ్యారు.. మునుగోడు లో బీసీల శాతం ఇంత, అంతా అని అని చెప్పి బిసి అభ్యర్థికి టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేసిన నాయకులారా, ఇప్పుడు ప్రధాన పార్టీలన్నీ ఒకే సామాజిక వర్గానికి టికెట్ ఇస్తే మీ గొంతులన్నీ ఎందుకు మూగబోయాయి. మునుగోడు ఉప ఎన్నికల్లో బీసీ అభ్యర్థికి, బి ఎస్ పి అవకాశం ఇచ్చిన ఎందుకని స్వాగతించలేక , మొఖం చాటేశారో మునుగోడు ప్రజలకు సమాధానం చెప్పండి. మన బిసి పోరాటాలు ఏమయ్యాయి... మన ఉద్యమాలు ఎక్కడ పోయినాయో సమాధానం చెప్పండి. చండూరులో ప్రధాన పార్టీల అభ్యర్థుల నామినేషన్ లో గొంతులు చించుకొని నినాదాలు చేస్తూ. అగ్రవర్ణాల సంకలు నాకుతూ డబ్బు మద్యం కి బానిసలై.. మీరు కొట్టే జేజేలు చూస్తుంటే . బీసీ జనాలు తలదించుకున్నారు.. మీరు మారరని అందరికీ అర్థం అయింది. ఇప్పటికైనా కళ్ళు తెరవండి మన బీసీ నాయకుల్ని గెలిపిద్దాం... మన బీసీ ఐక్యతను చాటుకుందాం. మునుగోడు ఉప ఎన్నికల్లో మన ప్రతాపం చూపిస్తే రాష్ట్రంలోని బీసీలంతా మనని ఆదర్శంగా తీసుకుంటారనేది వచ్చి నిజం. మేలుకో బిసి మార్చుకో నీ నీతి

## ములాయం మరణం...
## దేశానికి తీరని లోటు

### ఒక గొప్ప బీసీ నాయకున్ని దేశం కోల్పోయింది

### బీసీ రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ బద్దుల శ్రీధర్ యాదవ్



సమాజ్ వాదీ పార్టీ వ్యవస్థాపకుడు, యూపీ మాజీ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్ మరణం పట్ల బీసీ రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ బత్తుల శ్రీధర్ యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపాన్ని తెలియజేశారు. దేశం ఒక గొప్ప బీసీ నాయకుడిని కోల్పోయిందని, సాధారణ కుటుంబం నుంచి వచ్చిన ములాయం సింగ్ యాదవ్ జాతీయ రాజకీయాలలో తనదైన ముద్ర వేసుకున్నారని ఆయన అన్నారు. ములాయం లోటును, మరి ఎవరు భర్తీ చేయలేరని చెప్పారు.. ప్రముఖ సోషలిస్టు నాయకులు రామ్ మనోహర్ లోహియా, ప్రముఖ స్వతంత్ర సమరయోధులు రాజ్ నారాయణ్ వంటి గొప్ప నేతల స్ఫూర్తితో ములాయం సింగ్ యాదవ్ రాజకీయాల్లోకి వచ్చారని బత్తుల శ్రీధర్ యాదవ్ పేర్కొన్నారు. దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్ కు మూడుసార్లు ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా పనిచేసిన ములాయం తన జీవితాంతం నిరుపేద బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసమే పని చేశారని గుర్తు చేసుకున్నారు. ములాయంసింగ్ యాదవ్ కుమారుడు అఖిలేష్ యాదవ్ కు వారి కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా బద్దుల శ్రీధర్ యాదవ్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.





## సెలవుల తర్వాత పెరిగిన కోవిడ్ కేసులు.. నగరాల్లో మళ్లీ లాక్‌డౌన్

బీజింగ్: చైనాలో అక్టోబర్ తొలి వారంలో జాతీయ సెలువులు దినాలను ప్రజలు ఎంజాయ్ చేశారు. వాస్తవానికి ప్రయాణాలు తగ్గించుకోవాలని నిబంధనలు ఉన్నా.. ప్రజలు మాత్రం ఆ సెలవు రోజుల్లో తెగ తిరిగారు. దీంతో మళ్లీ చైనాలో కోవిడ్ కేసులు పెరుగుతున్నట్లు తాజా రిపోర్ట్‌లు చెబుతున్నాయి. కొన్ని పట్టణాల్లో సోమవారం నుంచి మళ్లీ లాక్‌డౌన్లు ప్రారంభించారు. మరో వైపు వచ్చే వారం నుంచి బీజింగ్‌లో కమ్యూనిస్టు పార్టీ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో ముందస్తుగానే లాక్‌డౌన్ అమలు చేస్తున్నట్లు అర్థమవుతోంది. తాజాగా ఉత్తర చైనాలోని షాంగ్జీ ప్రావిన్సులో ఉన్న ఫెన్‌యాంగ్ సిటీలో లాక్‌డౌన్ విధించారు. సిటీలో వైరస్ టెస్టింగ్ నిర్వహిస్తున్న సమయంలో కొన్ని పాజిటివ్ కేసులు నమోదు అయినట్లు స్థానిక మీడియా చెబుతోంది. ఇక ఇన్నర్ మంగోలియా ప్రాంతంలో ఉన్న రాజధాని హొహాట్‌లో ఆంక్షలు విధించారు. బయిటి నుంచి వచ్చే వాహనాలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. గడిచిన 12 రోజుల్లో ఆ నగరంలో సుమారు 2వేలకు పైగా కరోనా కేసులు నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. కరోనా నియంత్రణ విషయంలో చైనా ఇంకా కఠిన ఆంక్షలను అమలు చేస్తోంది. కానీ ఆదివారం నుంచి కమ్యూనిస్టు పార్టీ సమావేశాలు ఉన్న నేపథ్యంలో మరింత కలవరం పెరిగింది. పార్టీ సమావేశాలపై ప్రభావం పడకుండా ఉండేందుకు ముందుగానే పలు నగరాల్లో లాక్‌డౌన్లు అమలు చేస్తున్నట్లు తెలుస్తోంది. జీరో కోవిడ్ పాలసీలో భాగంగా ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నట్లు అధికారులు చెబుతున్నారు.



## 12 క్రస్ట్ గేట్ల ద్వారా సాగర్ నీరు విడుదల

నందికొండ/కేతేపల్లి అక్టోబర్ 10: నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు శ్రీశైలం నుంచి 1,50,366 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతున్నది. దాంతో సోమవారం 12 క్రస్ట్‌గేట్లను ఎత్తి 96,696 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. మొత్తం 1,47,130 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టు నుంచి విడుదలవుతున్నది. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం 589.60 అడుగులుగా ఉన్నది. %కాగా, మూసీ ప్రాజెక్టుకు ఎగువ నుంచి సోమవారం 5,323.03 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగింది. ప్రాజెక్టు 4 క్రస్ట్ గేట్ల ద్వారా 5,140.42 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. కాల్వలకు 481 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645 అడుగులు (4.46 టీఎంసీలు) కాగా, ప్రస్తుతం 643.35 అడుగులు (4.03 టీఎంసీలు) ఉన్నట్లు ప్రాజెక్టు ఏఈ ఉదయ్‌కుమార్ తెలిపారు.

## నేడు టీఆర్ఎస్‌వీ విస్తృత స్థాయి భేటీ.. హాజరుకానున్న మంత్రి కేటీఆర్



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం (టీఆర్ఎస్‌వీ) విస్తృతస్థాయి సమావేశం మంగళవారం ఉదయం 10:30 గంటలకు తెలంగాణ భవన్‌లో జరుగుతుందని రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కే తా ర క రా వ ూ రా వు హాజరవుతారని తెలిపారు. సమావేశానికి టీఆర్ఎస్‌వీ రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కోఆర్డినేటర్‌లు, నియోజకవర్గ అధ్యక్షులు, మండల అధ్యక్షులు హాజరుకావాలని కోరారు.


విజయదశమి శుభాకాంక్షలతో...

నిజాలను నిర్భయంగా చెప్పేందుకు... అవినీతి, అక్రమాల గుట్టు విప్పేందుకు... ప్రజా సమస్యల పరిష్కారానిపై, రాజకీయ నాయకులు తెర వెనుక బాగోతాలను తేట తెల్లం చేసేందుకు... మీ ముందుకు వస్తున్న

వార్త మిర్రర్ న్యూస్ ఛానల్

ఆదరించండి... ఆశీర్వదించండి

ఉప్పల వెంకటేష్, నెట్ వర్క్ ఇంచార్జీ
9199 4922 2450

# మూసాపేట్ సగర సంఘం నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఉప్పరి శేఖర్ సాగర్

హైదరాబాద్ వార్త మిర్రర్ : గ్రేటర్ హైదారాబాద్ పరిధిలోని మూసాపేట్ సగర సంఘం నూతన భవనం స్థానిక శాసన సభ్యులు మాధవరం కృష్ణారావు రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర పూజా కార్యక్రమం లో పాల్గొన్ని అనంతరం మూసాపేట్ సగర సంఘం అధ్యక్షులు యస్.పి వెంకటేష్ సగర అధ్యక్షన జరిగిన సభలో ప్రసంగించడం జరిగినది. నూతన భవనం ప్రారంభోత్సవం సందర్బంగ మూసాపేట్ సంఘం వారికి ఉప్పరి శేఖర్ సగర గారు అభినందనలు తెలియజేసారు. వారి చేతుల మీదుగ మూసాపేట్ గౌరవ సలహాదారులను వారి కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర సంఘం గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర గారు, గౌరవ సలహాదారులు కె.పి.రామ్ సగర, రాష్ట్ర ప్రధాన కార్యధర్శి గౌరక్క సత్యంసగర, కోశాధికారి నలుబాల బిక్షపతి సగర, యాదాద్రి అన్నదాన సత్రం అధ్యక్షులు కె.పి.రాములు సగర, కోశాధికారి కృష్ణ సగర, రాష్ట్ర మాజీ అధ్యక్షులు బంగారు నర్సింహా సగర, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి. ధామోదర్ సగర, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు పెద్దబూది సతీష్ సగర, రాష్ట్ర మహిళ సంఘం అధ్యక్షురాలు పెద్దబూది మహేశ్వరి సగర, ప్రధాన కార్యధర్శి స్రవంతి



సగర, ఉపాధ్యక్షురాలు జయమ్మ సగర, గ్రేటర్ హైదారాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవిసగర, గౌరవాధ్యక్షులు అస్కని వెంకటస్వామి సగర, ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకట్రాములు సగర, కోశాధికారి దిండి రామస్వామి సగర, గ్రేటర్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రంశెట్టి సీతారాం సగర, ప్రధాన కార్యదర్శి సాయికుమార్ సగర, కోశాధికారి వేముల మహేష్ సగర, మూసాపేట్ సగర సంఘం గౌరవ సలహాదారులు శ్రీ మహిళ సంఘం, యువజన సంఘం, సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వనస్థలిపురం కన్యకా పరమేశ్వరి అమ్మవారికి kg బంగారు కిరీటం బహుకరణ

రంగారెడ్డి అర్బన్: వార్త మిర్రర్ : వనస్థలిపురం కన్యకా పరమేశ్వరి అమ్మవారికి స్థానిక ఆర్యవైశ్యులు కేజీ బంగారు కిరీటాన్ని బహూకరించారు. వచ్చే సంవత్సరం దసరా పండగ వరకు అమ్మవారికి బంగారు పట్టుచీరను సమర్పించాలని స్థానిక ఆర్యవైశ్యులు ఉత్సాహంగా ఉన్నారు, ఈ యొక్క కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, ఫౌండర్ చైర్మన్ చింతల రవికుమార్ గుప్త, ప్రస్తుత చైర్మన్ వేముల జయరాములు, జనరల్ సెక్రెటరీ వెంకటేష్ గుప్తా, ట్రెజరర్ అల్లాడి లక్ష్మీనారాయణ గుప్తా, సభ్యులు కుంకిమల్ల కిషోర్ కుమార్, ఆలేటి రవి, తడకమల్ల రవి,పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షులు తడకమళ్ళ విజయ్ పాల్గొన్నారు.

## యూపీ మాజీ ముఖ్యమంత్రి ములాయంకి సంతాపం తెలియజేసిన ఎమ్మెల్యే గుర్కజైపాల్ యాదవ్



కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 10 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం సమాజ్ వాదీ పార్టీ వ్యవస్థాపకుడు, యూపీ మాజీ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్ మరణం పట్ల కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. ప్రముఖ సోషలిస్టు నాయకులు రామ్ మనోహర్ లోహియా, ప్రముఖ స్వతంత్ర సమరయోధులు రాజ్ నారాయణ్ వంటి గొప్ప నేతల స్ఫూర్తితో ములాయం సింగ్ యాదవ్ రాజకీయాల్లోకి వచ్చారని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు.దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్ కు మూడుసార్లు ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా పనిచేసిన ములాయం తన జీవితాంతం నిరుపేద బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసమే పని చేశారని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గుర్తు చేసుకున్నారు. ములాయంసింగ్ యాదవ్ కుమారుడు అఖిలేష్ యాదవ్ కు వారి కుటుంబ సభ్యులకు మన కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

# కల్వకుర్తి నియోజవర్గంలో దేవాలయాలకు సిసి రోడ్లు నిర్మిస్తున్న ఐక్యత ఫౌండేషన్

## చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 10 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,ఎన్ఆర్ఐ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు కల్వకుర్తి నియోజకవర్గం లోని కల్వకుర్తి వెల్దండ ఆమనగల్లు తలకొండపల్లి మాడుగుల కడ్తాల్ మండలాల్లో పర్యటిస్తూ గ్రామాలకు అవసరమైన కనీస మౌలిక వసతులు కల్పిస్తున్నారు.విద్య, వైద్యం, ఉపాధి. రహదారులు, దేవాలయా అభివృద్ధికి పెద్దపీట వేస్తూ అభివృద్ధి పనుల్లో ముందుకు సాగుతున్నారు. గతంలో వెల్దండ మండలం నగరగడ్డ తండాలో పర్యటించినప్పుడు సేవాలాల్ దేవాలయానికి సిసి రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు 150 మీటర్ల సిసి రోడ్డు కు సంబంధించి అవసరమైన మెటీరియల్ ను అందజేసి రోడ్డు పనులను ప్రారంభించారు.





## మృతుల కుటుంబాలకు ప్రజా సేవకుడు ఎరోళ్ళ రఘూవేదర్ ఆర్థిక సాయం

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 10 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తల్ మండలంలో మరణించిన మృతుల కుటుంబాలకు ఎరోళ్ల రాఘవేందర్ ఆర్థిక సాయం అందించారు.కడ్తాల్ గ్రామంలో ఒగ్గు జంగమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 5000/ వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబ సభ్యుల్లో మనోధైర్యాన్ని నింపి, వారికి తానున్నానని భరోసా కల్పించారు. ఏ ఆపద వచ్చినా తానున్నానని విషయాన్ని మరిచిపోవద్దని సూచించారు కోద్ది రోజుల క్రితం వంపుగుడ రమేష్ బైక్ పై కింద పడి గాయాలపాలయ్యారు అన్ని తెలిసి పరామర్శంచారు ఈ కార్యక్రమంలో కడ్తల మండల అంబేద్కర్ అధ్యక్షుడు సిధిగారి దాసు,దేవ,మురళి, నర్సింహ,జంగయ్య,శివ, సాయి ప్రశాంత్,రాజేష్, మహేష్,మధు,అంజి పాల్గొన్నారు

# కేఆర్ఆర్ ఫుడ్ ల్యాండ్‌ను ప్రారంభించిన రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి



## చిన్న కుమారుడిని ఆశీర్వదించిన టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ విటాయిపల్లి లో కె ఆర్ ఆర్ ఫుడ్ ఐలాండ్ రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మరియు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముక్కరి.కృష్ణయ్య నివాసానికి వెళ్లి మనవడు మొదటి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఎస్సీ ఎస్టీ యాక్ట్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ఆమనగల్ మున్సిపాలిటీ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నేనావత్. పత్య నాయక్ ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు ఉపసర్పంచ్ గుమ్మకొండ రాజు. మార్కెట్ డైరెక్టర్ సుర మల్ల సుభాష్ .కౌన్సిలర్ సుజాత రాములునాయక్, కృష్ణానాయక్, సర్పంచ్ సోనా శీనునాయక్, ఎంపిటిసి సరిత పంతునాయక్, గూడూరు శ్రీనివాసరెడ్డి,టిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ యూత్ అధ్యక్షులు వడ్డే వెంకటేష్,రూపం వెంకట్ రెడ్డి ,చంద్ర శేఖర్, శంకర్ నాయక్, చంద్ర నాయక్, సోమ్లానాయక్, కృష్ణ, వడ్డే గణేష్, శేఖర్, శివ, టిఆర్ఎస్ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## గౌడ సంఘ భవనానికి శంకుస్థాపన చేసిన ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ బీర్ల అయిలయ్య

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో గౌడ సంఘ భవనానికి శంకుస్థాపన చేసిన టీపీసీసీ మెంబర్-ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బీర్ల అయిలయ్య ఈ సందర్భంగా నుతంగా గౌడ సంఘం అధ్యక్షుడుగా ఎన్నికైన రమేష్ కి శుభాకాంక్షలు తెలిపారు.గౌడ్ సంఘ భవననిర్మాణం లో నా వంతు కృషి ఉండటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.అదే విధంగా గౌడ సంఘానికి బీర్ల ఫౌండేషన్ తరపున ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు.ఆలేరు ఎంపీపీ. ,భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిధులతో అన్ని రాకలుగా అభివృద్ధి చేసుకుందమని తెలిపారు..అన్ని కుల సంఘాలకు సొంత భవనాలు ఉండాలని కోరారు.గ్రామాలు బాగుపడితేనే దేశం బాగుపడుతుందని బీర్ల అయిలయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు ఎంపీపీ అశోక్,మండల పార్టీ అధ్యక్షుడు వేంకటేశ్వర రాజు,గౌడ సంఘం అధ్యక్షుడు రమేష్,యువ కాంగ్రెస్ నాయకులు విజేందర్ రెడ్డి,ప్రవీణ్,గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు...





## బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్‌రెడ్డి

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 10 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల పరిధిలోని గల్లోనిపల్లి. గ్రామనికి చెందిన నాగోజీ అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందారు మృతుని కుటుంబాన్ని సోమవారం ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు జగన్.కొండల్ పరామర్శించి మృతునికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అందజేసిన. ఐదు వేల రూపాయలను.మృతుని కుటుంబ సభ్యులకు అందించారు . ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు.రాహుల్.బాలాజి నగేష్ .కృష్ణయ్యతో పాటు తదితరులు ఉన్నారు



## రాష్ట్రంలో ఇచ్చిన హామీలను నేరవేర్చు

### కేసీఆర్ బిఆరెస్ పార్టీపై మండిపడ్డా టీపీసీసీ మెంబర్ బీర్ల అయిలయ్య

యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసినాకే దేశానికి వెళ్లాలని డిమాండ్ చేశారు....మిగులు బడ్జెట్ తో వచ్చిన తెలంగాణ ను అప్పుల తెలంగాణ గా మార్చి ఇప్పుడు దేశ రాజకీయాలకు పోవడం సరికాదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క నిరుద్యోగులకు ఉద్యోగం ఇవ్వలేదని. .ఇచ్చిన హామీలను నెరవేర్చాకుండ టీఆరెస్ ను బిఆరెస్ పార్టీ గా మార్చి మరో నాటకం ఆడుతున్నారని అన్నారు తెలంగాణ రాష్ట్ర సాధన పేరుతో అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు మేలు చేసి దేశనికి మేలు చేయాలని డిమాండ్ చేశారు...కాళేశ్వరం పేరుతో కోట్ల రూపయలు దండుకొని వెళ్లి ఇప్పుడు దేశంలో డబ్బు ను దండు కోవాలని చూస్తున్నారని ఆరోపించారు..ఈ ఉన్న సంవత్సర కాలంలో అయిన రాష్ట్ర ప్రజలకు న్యాయం చేయాలని ఇచ్చిన హామీలను పూర్తిస్తాయిలో నెరవేర్చాలని కోరారు.

# తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టి డబ్ల్యూ జె ఎఫ్) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట శాంతియుత ధర్నా

## పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ కు జర్నలిస్టు సంఘం నాయకులు అందజేత




వార్త మిర్రర్ ప్రతినిధి సూర్యాపేట జిల్లా అక్టోబర్ 10 : ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు డిమాండ్స్ డే సందర్భంగా సూర్యాపేట జిల్లా కమిటీ శాంతియుత ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టి డబ్ల్యూ జె ఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు అయితబోయిన రాంబాబు గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడి 8 సంవత్సరాలు అవుతున్న ఉద్యమ సమయంలో జర్నలిస్టులకు కేసీఆర్ ఇచ్చిన హామీలు నీటిమీద రాతలుగా మారిపోయాయని అన్నారు.. ఉద్యమ సమయంలో కేసీఆర్ హామీ ఇచ్చినట్లుగా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు .జర్నలిస్టుల పిల్లలకు కార్పొరేట్ విద్యాసంస్థలలో ఉచిత ప్రవేశం కల్పించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు ఇటీవల కాలంలో జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో జర్నలిస్టుల రక్షణ కోసం కఠినమైన చట్టాలను తీసుకురావాలని అన్నారు. హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న జర్నలిస్టులందరికీ జర్నలిస్టు బందు పథకాన్ని ప్రవేశపెట్టాలని కోరారు అర్హులైన జర్నలిస్ట్ అందరికీ తక్షణమే హెల్త్ కార్డులు, అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ కు జర్నలిస్టు సంఘం నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ జేఎఫ్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి పాల్వాయి జానయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బుక్క రాంబాబు నాయిని శ్రీనివాసరావు జిల్లా నాయకులు చలిగంటి పుల్లారావు సాయి గట్టు అశోక్ శ్రీరాములు తండు నాగేందర్ వెంకటేష్ సైదులు దామోదర్ నాగేశ్వరరావు మహేష్ సంజయ్ నాగరాజు సతీష్ రామారావు రాంబాబు వీర స్వామి ప్రభు వెంకన్న మా తెలంగాణ టీవీ సూర్యాపేట జిల్లా స్టాఫర్ షేక్ సైదా వీడియో గ్రాఫర్ విశాఖ తదితరులు పాల్గొన్నారు

## ములాయం సింగ్ యాదవ్ మరణం దేశ రాజకీయాలకు తీరని లోటు

### భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి.

యాదాద్రి వార్త మిర్రర్ : సమాజ్ వాదీ పార్టీ వ్యవస్థాపకుడు, మూడు సార్లు %ఖూ% ముఖ్యమంత్రిగా సేవలందించిన నాయకుడు, నాతోటి పార్లమెంట్ సభ్యుడు ములాయం సింగ్ యాదవ్ మరణం దేశరాజకీయాలకు తీరనిలోటు వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను... భువనగిరి ఎంపీ, టీపీసీసీ స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి...



## కుటుంబ అహంకార పాలనపై జరుగుతున్న ఈ ధర్మయుద్ధంలో రాజగోపాల్‌రెడ్డికి అండగా నిలవండి

### బిజెపి నేత ఉప్పల లింగస్వామి



యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో ధర్మ యుద్ధం చేస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు రాష్ట్రంలో కుటుంబ అవినీతి పాలన అంతం కావాలంటే మునుగోడు ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేలు మంత్రులు ఎంతమంది వచ్చినా అధికార టీఆర్ఎస్ పార్టీని ఓడించాలని ప్రజలను కోరారు రాష్ట్రంలో రానున్నది బిజెపి ప్రభుత్వం అని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు



## రామాలయం నిర్మాణ పనులు ప్రారంభం: సర్పంచ్ సక్కుబాయమ్మ

హుజూర్ నగర్ అక్టోబర్ 10, వార్త మిర్రర్ ప్రతినిధి : గరిడేపల్లి మండల పరిధిలోని ఎల్బీనగర్ గ్రామంలో నూతనంగా రాతి కట్టడంతో నిర్మిస్తున్న శ్రీ కోదండ రామాలయం పనులను సోమవారం సర్పంచ్ నలబోలు సక్కుబాయమ్మ నారాయణరెడ్డి లు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వం రాజుల కాలంలో నిర్మించినట్లుగా దేవాలయాన్ని రాయితో నిర్మిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్తుల సహకారంతో సుమారు 30 లక్షల దాక వెచ్చించి ఆలయ నిర్మాణం చేపడుతున్నట్టు తెలిపారు గ్రామ పెద్దలు భక్తులు మహిళలు ప్రజలు పాల్గొన్నారు



## ఫెర్టిలైజర్స్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్ నగర్ అక్టోబర్ 10 వార్త మిర్రర్ ప్రతినిధి : గరిడేపల్లి మండలం పోనుగోడు గ్రామములోని ఎంపీటీసీ - 2 మెళ్ళచెరువు వెంకటరమణ సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన పార్వతి పరమేశ్వర పర్టిలైజర్ & పెస్టిసైడ్స్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజూర్ నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు

## ములాయం సింగ్ యాదవ్ మృతి జాతీయ రాజకీయాలకు తీరనిలోటు.. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



హస్తినాపురం.. వార్త మిర్రర్ : అక్టోబర్ 10 సమాజ్ వాదీ పార్టీ వ్యవస్థాపకుడు, ములాయం సింగ్ యాదవ్ మృతి జాతీయ రాజకీయాలకు తీరనిలోటు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి తన సంతాపాన్ని తెలియజేస్తూ దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్ కు మూడుసార్లు ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా పనిచేసిన ములాయం సింగ్ యాదవ్ తన జీవితాంతం జాతీయ రాజకీయాలకు అంకితం అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

## ములాయం మృతి బాధాకరం : ఎం బి కృష్ణ యాదవ్



హైదరాబాద్, వార్త మిర్రర్ : కేంద్ర మంత్రిగా, యూపీ సీఎంగా మూడు సార్లు పనిచేసిన ములాయం సింగ్ యాదవ్ తెలంగాణ యాదవ అధికారుల సంఘం అధ్యక్షుడు ఎంపీ కృష్ణ యాదవ్ అన్నారు.. ములాయంసింగ్ యాదవ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు..ఈ కార్యక్రమంలో. జి రాజశేఖర్ యాదవ్, దేవేందర్ యాదవ్, రవికుమార్, జి. రాజు యాదవ్, . నగేష్ యాదవ్.



## మునుగోడు ఎన్నికల ప్రచరంలో బూత్ ఇన్చార్జ్ డా.వేణుధర్‌రెడ్డి

దేవత్ పల్లి అక్టోబర్ 10 వార్త మిర్రర్ : దేవత్ పల్లి గ్రామ ముఖ్య కార్యకర్తలతో ఎన్నికల సమీక్షా సమావేశం నిర్వహించిన బూత్ ఇంచార్జ్ దూదిపాల వేణుధర్ రెడ్డి., మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి కీ దేవత్ పల్లి బూత్ నుండి అధిక మెజారిటీ సాధించే దిశగా ప్రతి కార్యకర్త పని చేయాలని కోరారు. మనుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని అత్యధిక మెజారిటీలో గెలుపొందించే దిశగా గ్రామ యువత ముఖ్యపాత్ర పోషించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అంజీ,చారి, కరుణాకర్, యన్ ఎస్ యు ఐ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్, సయ్యద్ మొయిన్ పాష,కొత్తగొల్ల ఆంజనేయులు, ఎరుకల యాదయ్య, నారోజు సైద చారి, నారోజు ఆచారి, జక్కుల శివ, రాకేష్, శివ, అనిల్, కొత్తగొల్ల రాములు, అనిల్, శ్రీశైలం ఈదయ్య, సత్తయ్య, బన్ని, కుందరపు సంపంగి, వెంకటేష్, రామలింగం, నర్సింహ్మా, గంటెల రత్నాకర్,మాండెం సత్యనారి, ముదిగోండ సాలయ్య, మల్లేష్, పోలెపాక సాలయ్య, ఎరుకల అశోక్, మహమ్మద్ జంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపద కాలంలో ఐక్యత ఫౌండేషన్

### కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి సహాయం అందించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి





రంగారెడ్డి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 10 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం పేద కుటుంబాలకు ఆపద సమయాల్లో అండగా ఉంటూ కుటుంబానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పెద్దన్న లాగా నిలుస్తున్నారు పేద ప్రజల ఆర్థిక పరిస్థితులను, వారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆర్థిక సహాయం అందజేస్తూ ఆపద సమయాల్లో వారికి చేదోడు వాదోడుగా నిలుస్తున్నారు. వెల్దండ మండలం నగరగడ్డ తండాకు చెందిన పిప్లి కిడ్నీ సంబంధ వ్యాధితో హైదరాబాద్లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆదివారం రాత్రి తన ఫౌండేషన్ సభ్యుల ద్వారా రూ. 10వేలు ఆర్థికసాయం చేశారు ఆపద సమయాలు ఆదుకుంటున్న రాఘవేందర్ రెడ్డిని పలువురు అభినందిస్తున్నారు. కార్యక్రమంలో నగరగడ్డ సర్పంచ్ దశరథ్, లాలూ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు

## ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా దుష్ప్రచారాలపై షీటీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం




మిర్యాలగూడ వార్త మిర్రర్ : నల్గొండ జిల్లా ఎస్పీ రామ రాజేశ్వరి ఆదేశాల మేరకు మిర్యాలగూడ షీ టీం ఆధ్వర్యంలో మండలంలోని అవంతిపురం గ్రామములోని శ్రీ ప్రకాష్ రెసిడెన్షియల్ స్కూల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షీ టీం ఏ ఎస్ ఐ కె మారయ్య మాట్లాడుతూ మహిళలు, విద్యార్థినిలు పాఠశాలకు వచ్చే క్రమంలో ఆకతాయిలు అల్లరి పెట్టడము వెకిలి చేష్టలు చేస్తే షీ టీం100 కు ఫోన్ చేయాలని వారి పేర్లను ఎవరికీ తెలియ కుండా ఆకతాయిల పై చర్యలు తీసుకుంటామని అన్నారు. మరీ ముఖ్యంగా కొవిడ్ పాండమిక్ లో విద్యను అభ్యసించడానికి వచ్చిన మొబైల్ ఫోన్లో విద్యార్థులు కొంతమంది చెడు వ్యాపకాలను అలవాటు చేసుకుని ఆర్థికంగా నష్టపోతున్నారని కావున యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా విద్యాభ్యాసం చేసి ఉన్నత పదవులను పొందాలని విద్యార్థులకు సూచించారు. చాలామంది మైనర్ బాల బాలికలు ద్విచక్ర వాహనాలను నడుపుతూ ప్రమాదాలకు గురి అవుతున్నారని 18 సంవత్సరాలు వచ్చిన తర్వాత లైసెన్స్ ను పొంది ని వాహనాలను నడపాలని విద్యార్థులకు సూచించారు. 100 నెంబర్కు ఫోను ద్వారా మహిళలపై జరిగే ఈవ్ టీజింగ్ అరికట్టడానికి షీ టీం బృందం అందులో అందుబాటులో ఉండి బాధితులకు సేవ చేస్తామని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్సై లంకమల్ల బిక్షం, ప్రకాష్ స్కూల్ కరస్పాండెంట్ కొలిపాక రమాకాంతరావు, పాఠశాల ప్రిన్సిపల్ కే శారద ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ కు ఘనంగా సన్మానం



వార్త మిర్రర్, మల్కాజ్గిరి : ప్రపంచ వరిష్ట పౌరుల దినోత్సవం సందర్భంగా సోమవారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీలో సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో రామకృష్ణ, అప్పలనాయుడు, లక్ష్మి మరియు జానయ్య రాజమణి లను పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిజన్ టిఆర్ఎస్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. సీనియర్ సిటిజన్ సలహాలు సూచనలు నేటితరం యువతకు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి జిహెచ్ఎంసి సర్కిల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లికార్జున్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకట సుబ్బయ్య కార్యదర్శి జానయ్య జిహెచ్ఎంసి మల్కాజిగిరి సర్కిల్ ఆసరా కమిటీ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి ప్రశాంత్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దుర్గా దాస్ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సత్యమూర్తి టిఆర్ఎస్ నాయకులు సంపత్, బ్రహ్మయ్య, ఉమాపతి, కిషోర్, రాము, కాలనీ సభ్యులు రత్న భూషణ్, కన్నారావు, యాదగిరి, ప్రసాద్ రావు, జిహెచ్ఎంసి సర్కిల్ అధికారులు డి ఈ లౌక్య ఏ ఈ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్ళస్థలాలు ఇవ్వాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట ధర్నా

### తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్)




వార్త మిర్రర్ మేడ్చల్, మల్కాజిగిరి,కలెక్టరేట్ : జిల్లాలో పని చేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఇళ్ళు లేదా ఇళ్ళస్థలాలు మంజూరు చేయాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్) మేడ్చల్, మల్కాజిగిరి కమిటీ అధ్వర్యంలో సోమవారం అంతాయిపల్లిలోని మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ మేరకు జిల్లా అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇల్లు లేదా ఇలా పట్టాలు ఇవ్వాలని కోరుతూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ జిల్లాలో చాలామంది జర్నలిస్టులు పేదరికంలో సొంత ఇళ్ళు లేక అద్దె ఇళ్ళల్లో ఉంటూ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ళు లేదా ఇళ్ళస్థలాలు మంజూరు చేయాలని కోరారు. అదే విధంగా దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఇతర సమస్యలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాలని కోరారు. ఈ సమస్యలపై తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా "జర్నలిస్టుల డిమాండ్స్ డే" ను పాటిస్తూ కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించి ఈ మేరకు వినతిపత్రాలు సమర్పిస్తున్నమన్నారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్ళస్థలాలు ఇవ్వాలని కోరారు. చిన్న పత్రికలకు అక్రెడిటేషన్ కార్డులు, అడ్వర్టైజ్ మెంట్స్ పెంచాలన్నారు. జర్నలిస్టులకు రైల్వే రాయితీ పాస్ లు పునరుద్ధరించాలని కోరారు. బస్ పాస్, రైల్వే పాస్ లపై వంద శాతం రాయితీ కల్పించాలన్నారు. జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు సైతం ఆర్టీసీ బస్ రాయితీ వర్తింపజేయాలన్నారు. అదే విధంగా జర్నలిస్టులకు టోల్ గేట్ ఫీజు నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. మహిళా జర్నలిస్టుల రాత్రి వేళల్లో రవాణా సౌకర్యం కల్పించాలని, జర్నలిస్టులకు "జర్నలిస్టుబంధు" పథకం ప్రవేశ పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్) మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, కోశాధికారి బెలిదే అశోక్ గుప్తా, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐఎఫ్ డబ్ల్యూజె) జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎంపల్లి పద్మారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తన్నీరు శ్రీనివాస్, యవాపురం రవి, పటేల్ నరసింహ, జిల్లా ఉపాధ్యక్షులు పత్రాల సురేష్ గౌడ్, రవి చారీ, సంయుక్త కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, జగదీశ్వర్, గుమ్మడి హరిప్రసాద్, పరుశురాం, ఎం విష్ణు, భాస్కర్, దుర్గారావు, నాగరాజు గౌడ్, ఆంజనేయులు, రజిని మంజుల రెడ్డి, బాలరాజు, వీరేష్ ముదిరాజ్, కోట్ల రాజు, దినకర్, రాజేష్, రవీందర్ రెడ్డి, డేవిడ్, వెంకట్ సంజీవరెడ్డి, సౌభాగ్యవతి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతో బీజేపీ నాయకులు మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారు: తమ్మినేని వీరభద్రం



చౌటుప్పల్ వార్త మిర్రర్: మునుగోడు ఎన్నికలలో ఓడిపోతామన్న భయంతో విచక్షణ కోల్పోయి బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ మాట్లాడుతున్నారని సీపీఎం పార్టీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. చౌటుప్పల్ మండలం జైకేసారం, నేలపట్ల, మందోల్లగూడెం గ్రామాలలో పర్యటించి మాట్లాడుతూ మునుగోడు ఎన్నికల్లో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు ఖాయమని అన్నారు. రాజగోపాల్ రెడ్డి జనం సమస్యలు పట్టించుకోకుండా తన స్వప్రయోజనాల కోసమే పార్టీని వాడుకొని ప్రజలను పక్కన పెట్టారని, తాను కాంట్రాక్టర్లకు అమ్ముడుపోయానని స్వయంగా ఒప్పుకున్నారని ఇప్పుడు ఏం మొహం పెట్టుకొని మళ్ళీ ఓట్లు అడగడానికి వస్తున్నారో ప్రజలకు తెలియజేయాలని అన్నారు. మునుగోడు ప్రజలు సాయుధ పోరాట స్ఫూర్తితో నిండిన చైతన్యవంతులని ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని పిలుపునిచ్చారు. బిజెపి పార్టీ నాయకులకు తాము ఓడిపోతామని అర్థమయ్యే ఆ పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్ మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారన్నారు. రాష్ట్రంలో మతకల్లోలాలు,అల్లర్లు సృష్టిస్తున్న బీజేపీని ఓడించాలని కోరారు. కారు గుర్తుపై ఓట్లు వేసి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, కార్యవర్గ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, చౌటుప్పల్ మండల, మున్సిపల్, కార్యదర్శులు గంగాదేవి సైదులు, బండారు నరసింహ. నాయకులు తడక మోహన్, బుట్టి కృష్ణ, కొండే శ్రీశైలం, బోదాసు వెంకటేశం, పల్లె మధు కృష్ణ, రాగిరు కృష్ణయ్య, జహంగీర్, శ్రీనివాస్, దొడ్డి శేఖర్, బయ్య దామోదర్, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కులమతాలను రెచ్చగొట్టే బీజేపీ పార్టీని ఓడించాలి

### గూడెం మహిపాల్ రెడ్డి



చౌటుప్పల్ వార్త మిర్రర్: చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని ఎస్ఎంఆర్ ఫంక్షన్ హాల్లో 1వ,13వ వార్డుల టీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. పఠాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడు ప్రజలు చాలా మేధావులు,చైతన్య పరులని అభివృద్ధి చేసేవారికే ఓటు వేసి గెలిపిస్తారని అన్నారు.రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో సబ్బండ వర్గాలు సంతోషంగా ఉన్నారని కెసిఆర్ నాయకత్వం లో సంక్షేమం ఒకవైపు,అభివృధి ఒక వైపు జరుగుతున్నాయన్నారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఏమి నిధులు ఇచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.బీజేపీ నాయకులు కులలను,మతాలను రెచ్చగొట్టాలని చూస్తున్నారని,రాజ గోపాల్ రెడ్డి సొంత లాభాలు,కాంట్రాక్ట్ ల కోసం ఉప ఎన్నికలు తెచ్చారని ఆరోపించారు.మునుగోడు ప్రజలు బీజేపీ పార్టీ కి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో అధిక మెజార్టీ సాధించి అభివృద్ధిలో భాగమవ్వాలని పిలుపునిచ్చారు. బీజేపీ పార్టీ వస్తె మోటర్లకి మీటర్లు పెడతారని,సంక్షేమ పథకాలు కావాలో అభివృద్ధి నిరోధక పార్టీ కావాలో ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని తెలిపారు.నవంబర్ 3న ప్రజలు టీఆర్ఎస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించి చారితాత్మక తీర్పు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు,ఎమ్మెల్సీ టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి, టిఆర్ఎస్ నాయకులు చింతా ప్రభాకర్,చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, వార్డుకౌన్సిలర్లు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు భారీ షాక్

**"భారీగా టిఆర్ఎస్ పార్టీలో చేరిక"**

**మునుగోడులో గులాబీ జెండా ఎగరడం ఖాయం**

**రెండు, మూడు స్థానాలకు కాంగ్రెస్, బీజేపీ మధ్య గట్టి పోటీ**

**22వేల కాంట్రాక్టు ఇస్తారనే బీజేపీలో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



దేవరకొండ అక్టోబర్ 10 వార్త మిర్రర్: మునుగోడులో గులాబీ జెండా ఎగరడం ఖాయం అని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు .సోమవారం నాంపల్లి మండలం ఎస్,లింగోటం గ్రామంలో భారీగా ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీ లో చేరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... వచ్చేనెల 3న జరుగనున్న మునుగోడు ఉపఎన్నికలో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని నియోజకవర్గ ప్రజలను అభర్థించారు. కాంట్రాక్టు కోసం కక్కుర్తి పడి బీజేపీలో చేరి మునుగోడు నియోజకవర్గ ప్రజలను మోసం చేసిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి ఉపఎన్నికల్లో ఓటర్లు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. 22వేల కాంట్రాక్టు ఇస్తారనే కమిట్మెంట్ తో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీలో చేరారని ఆయన ఆరోపించారు. ఉప ఎన్నికలో గెలిచేందుకు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి బరితెగింపునకు పాల్పడుతున్నారని విమర్శించారు. మునుగోడు ఉప ఎన్నికలో గెలిచేందుకు రూ. 500 కోట్లు ఖర్చు చేస్తానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీ పెద్దలకు చెప్పినట్టు సమాచారం ఉందని శుక్రవారం టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ మీడియాతో చిట్‌చాట్‌లో వెల్లడించారని అన్నారు. బీజేపీ ఎంత ఖర్చుపెట్టినా గెలవదని ఆయన చెప్పారు. మునుగోడులో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపొందడం ఖాయమని, రెండు, మూడు స్థానాలకు కాంగ్రెస్, బీజేపీ మధ్య గట్టి పోటీ ఉందని ఆయన అన్నారు. టీఆర్ఎస్ సర్కారు ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి చైతన్యపర్చాలని పార్టీ శ్రేణులకు ఆయన దిశా, నిర్దేశం చేశారు. ఉపఎన్నికలో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్వలాభం కోసం ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి పార్టీ మారారని విమర్శించారు.వ్యవసాయ రంగంలో అద్భుతాలను సృష్టించాలనే ఉద్దేశంతో కేసీఆర్ అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మునుగోడు నియోజకవర్గ టీఆర్ఎస్ ఇంఛార్జీ గా కొనసాగుతూ విశేష సేవలందిస్తున్నారని ఆయన తెలిపారు. రైతుల్లో నవచైతన్యానికి సీఎం కేసీఆర్ నాంది పలికారు. రైతు బంధు పథకం ద్వారా ప్రభుత్వం ఎకరాకు రూ.10వేలు పంట సాయం అందిస్తున్నదని రైతులను చైతన్యపరిచారు. అన్నదాత మృతి చెందిన వారం రోజుల్లో రైతు బీమా పథకం ద్వారా చనిపోయిన రైతు కుటుంబానికి సర్కారు రూ.5 లక్షలు అందజేస్తున్నదని గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. రైతులు పండించిన పంటకు మార్కెటింగ్, గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేశారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలనే సీఎం కేసీఆర్ ఆకాంక్షకు అనుగుణంగా వ్యవసాయ రంగానికి కీలకంగా మారనున్న సాగునీరు, విద్యుత్, పెట్టుబడి సాయం,విత్తనాలు, ఎరువుల సాయం తదితర అంశాలపై ముఖ్యమంత్రి కేసీఆర్ తో సుదీర్ఘంగా చర్చించి సమస్యల పరిష్కారంపై తనదైన ముద్ర వేశారు. మిషన్ భగీరథ పథకం ద్వారా అడుగంటిన 45వేల చెరువుల పునరుద్ధరణ కోసం కృషి చేశారు. 24 గంటల ఉచిత విద్యుత్ గురించి అన్నదాతల్లో చైతన్యం పెంచారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ప్రాజెక్టులకు రూ.24,205 కోట్లు ఇవ్వాలని నితి అయోగ్ సిఫారసు చేసినా కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ టీఆర్ఎస్ పేరును భారత్ రాష్ట్ర సమితిగా రూపాంతరం చేశారు. దేశ రాజకీయాల్లో తెలంగాణ సీఎం కేసీఆర్ కీలక పాత్ర పోషించనున్నారని ఆయన తెలిపారు. సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ప్రకటన అనంతరం దేశ వ్యాప్తంగా చర్చ కొనసాగుతోందన్నారు. రాజకీయంలో పెను ప్రకంపనలు చోటు చేసుకున్నాయని ఆయన అన్నారు. ఇప్పటికే అనేక రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ సీఎంలు కేసీఆర్ కు మద్దతుగా నిలిచారని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు బంధు అధ్యక్షుడు రవీందర్ రెడ్డి,కంకణాల వెంకట్ రెడ్డి,%ఒఎచీ% రెడ్డి,దొంతం చంద్రశేఖర్ రెడ్డి,వెలుగురి వలపు రెడ్డి,ఉజ్జిని విద్యాసాగర్ రావు,పులిరాజ్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## స్వాములవారి లింగోటంలో ఉత్సహం నింపిన రేవంత్ ప్రచారం



చౌటుప్పల్ వార్త మిర్రర్: మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా చౌటుప్పల్ మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామంలో అభ్యర్థి పాల్వాయి స్రవంతి తో పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పాల్గొన్న రోడ్ షోలో లింగోటం గ్రామానికి చెందిన సీనియర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు భీముడి ప్రదీప్ జి ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రజలు వేలాదిగా తరలివచ్చి స్వాగతం పలికారు.గ్రామంలో దళితులకు గతంలో ఇందిరమ్మ పంచిన పట్టా భూములను ఎట్టి పరిస్థితుల్లో వదులుకునేది లేదు అని,తెరాస ప్రభుత్వం చేస్తున్న కుట్రను తిప్పి కొడతాం అని,ఎంతవరకైనా పోరాటం చేసి దళితులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.రోడ్ షో కి వచ్చిన అశేష జనాన్ని చూసిన రేవంత్ రెడ్డి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ని నమ్మి ప్రజలు గెలిపించిన సర్పంచ్ ఎంపీటీసీలు లక్షల రూపాయల డబ్బులకు అమ్ముడుపోతే తరతరాలుగా వారి తండ్రి తో పాటు ఆయన కూడా పార్టీ కోసం నిరంతరం కష్టపడుతున్నటువంటి వ్యక్తి భీముడి ప్రదీప్ జి అని ఆయన అభినందించారు.రోడ్ షో అనంతరం మండలంలో పార్టీ పరిస్థితులపై ఆయన ప్రదీప్ తో ఆర తిశారు లింగోటం గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో మండలంలో తీవ్రంగా కష్టపడాలని మరొక సంవత్సరంలో పార్టీ అధికారంలోకి వస్తుందని మీకు కూడా మంచి రోజులు వస్తాయి అని ఆయన భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## మునుగోడులో గెలుపే లక్ష్యంగా పని చేయాలి: మంత్రి కేటీఆర్

**కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్**



వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 10 : మునుగోడు ఉపఎన్నికల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర ఐటి,పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ కోరారు హైదరాబాద్ లోని ప్రగతి భవన్ లో మునుగోడు ఉప ఎన్నిక పై మంత్రి శ్రీనివాస్ గౌడ్ , కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ లతో కలిసి వివిధ సంఘాల నాయకులతో మంత్రి కేటీఆర్ సమీక్ష నిర్వహించారు.మునుగోడు ఎన్నికలో జరుగుతున్న ప్రచారంలో భాగంగా ప్రజలను ఓటర్లను చేతన్యం చేయటానికి రాష్ట్ర పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలను రాష్ట్ర పార్టీ అనుసరించాల్సిన విధి విధానాలను ఎన్నికల వ్యూహం గురించి అనేక సూచనలు చేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మంత్రి కేటీఆర్ అట్టి సూచనలను అంగీకరించడం జరిగింది రేపటి నుంచి ప్రచారంలో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా కూడా కార్యకర్తలను చైతన్యపరచి ఓటర్ల దగ్గరికి ఓటర్లను అవగాహన కల్పించి బిజెపి కాంగ్రెస్ వాళ్ళ ఎత్తుగడలను వారి అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టడాని సమయత్యం చేయడం జరుగుతుంది.ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో అధిక మెజార్టీతో అభ్యర్థిని గెలిపించేందుకు పార్టీ నాయకులు , కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా పెన్షనర్స్ ఎన్నికలు



దేవరకొండ అక్టోబర్ 10 వార్తా మిర్రర్ : తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ లో జిల్లా పెన్షనర్స్ ఎన్నికలు దేవరకొండ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో నిర్వహించారు.ఈ ఎన్నికల్లో భాగంగా జిల్లా పెన్షనర్స్ బాధ్యులుగా కంచర్ల నారాయణరెడ్డి, కార్యనిర్వహణ కార్య దర్శిగా బి జగపతిరావు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా తాడిశెట్టి సుదర్శన్,వనం బుచ్చయ్య జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన వారికి కార్యదర్శి తాడిశెట్టి నరసింహ,అంకం చంద్రమౌళి ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి పంగనూరు లింగయ్య, సహ అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి,ఉపాధ్యక్షులు ఆకులపల్లి అజాక్, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## కవలలకు జన్మనిచ్చిన నయనతార

స్టార్ హీరోయిన్ నయనతార కవల పిల్లలకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని ఆమె భర్త విఘ్నేష్ శివన్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఈ ఏడాది జూన్ 9న వీరు వివాహం చేసుకున్నారు. సరోగసీ పద్ధతి ద్వారా నయన్, విఘ్నేష్ సంతానాన్ని పొందారు. 'నయన్, నేను అమ్మా నాన్న అయ్యాం. మా జీవితంలోకి మగ కవల పిల్లలు అడుగుపెట్టారు. మా కుటుంబ సభ్యుల ఆశీర్వాదాలు ఫలించాయి. మా చిన్నారులకు మీ బ్లెస్సింగ్స్ కావాలి' అంటూ విఘ్నేష్ పేర్కొన్నారు. నయనతార ఇటీవల చిరంజీవి హీరోగా నటించిన 'గాడ్ ఫాదర్' చిత్రంలో కీలక పాత్రలో కనిపించింది.



## బీల్యానాయక్‌ను మెచ్చుకున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

దేవరకొండ అక్టోబర్ 10 వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికలలో భాగంగా మర్రిగూడ మండల పరిదిలో గల లేంకల పల్లి గ్రామంలో ఉప ఎన్నిక సందర్భంగా రాష్ట్రకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రేడ్డి రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షో కార్యక్రమంలో భాగంగా అత్యధిక జనసమికరించడంలో లేంకలపల్లి గ్రామ ఇంచార్జి అయిన కేతావత్ బీల్యానాయక్ ను రేవంత్ రేడ్డి అభినందించారు. కాంగ్రెస్ పార్టిలో మంచి భవిష్యత్ వుంటుందని వారి తేలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వయి శ్రవంతి, ఏం ఎల్ సి జీవన్ రేడ్డి , వేం నరేందర్ రేడ్డి ,మర్రేడ్డి రంగారేడ్డి,జిల్లా అధ్యక్షుడు శంకర్ నాయక్, బాలు నాయక్,రమేష్ రేడ్డి పల్లే రవి ,కాంగ్రెస్ పార్టి కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.



## ఉత్తమ ఫలితాలు సాధించిన మాతృశ్రీ కళాశాల విద్యార్థులు

చౌటుప్పల్ వార్త మిర్రర్: మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఆదివారం విడుదల చేసిన డిగ్రీ రెండవ మరియు నాల్గవ సెమిస్టర్ ఫలితాలలో మరోసారి అద్భుతమైన ఫలితాలతో 5 గురు విద్యార్థులు 10/10 సాదించరు,బి.అఖిల,నాతి శ్రుతి,గంగదేవి శిరీష,సయ్యద్ అమిషా బేగం,వీరమల్ల పూజిత వీరితో పాటు 40 మందికి పైగా విద్యార్థులు 9.0 కంటే ఎక్కువ గ్రేడ్ పాయింట్లు సాధించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల సెక్రటరీ ఎం సుభాష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకొని చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకోవాచ్చని తెలియచేశారు,అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కళాశాల సెక్రటరీ ఎం.సుభాష్ రెడ్డి డైరెక్టర్ జి.శ్రీనివాస్ ప్రిన్సిపాల్ బి.మహేందర్ రెడ్డి మరియు అధ్యాపక బృందంతో కలిసి బహుమతులు అందచేయటం జరిగింది



## మునుగోడు పోరులో కోమటిరెడ్డి ఈటెల సతీమణులు

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నామినేషన్ ర్యాలీ లో వారి సతీమణి లక్ష్మి మరియు హుజురాబాద్ఎ మ్మెల్యే ఈటెల రాజేందర్ సతీమణి మరియు మహిళ కార్యకర్తలతో పాల్గొనడం జరిగింది



## మిర్యాలగూడ జిల్లాకై ప్రజాభిప్రాయ సేకరణకు అనూహ్య స్పందన

మిర్యాలగూడ వార్త మిర్రర్ : మిర్యాలగూడను జిల్లాగా ఏర్పాటు చేయాలని కోరుతూ చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక బస్టాండ్ లోపల ప్రజాభిప్రాయం సేకరించారు. ఈ అభిప్రాయ సేకరణ కు విద్యార్థులు యువకులు ప్రజల నుంచి భారీ స్పందన వచ్చిందని ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జిల్లా ఏర్పాటు విషయంలో ప్రభుత్వం ప్రజల అభిప్రాయం గౌరవించాలని కోరారు. గత 3నెలల నుండి వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తున్న పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ప్రజాభిప్రాయానికి ప్రజల నుండి అనూహ్య స్పందన వచ్చిందని తెలిపారు. ఎప్పటికైనా ప్రభుత్వం తక్షణమే జిల్లా ఏర్పాటును ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో వినయ్, నాగరాజు ,శేషు ,మురళి యాదవ్,జగదీష్,శంకు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడు లో రాజగోపాల్ రెడ్డి విజయం ఖాయం

**బిజెపి రాష్ట్ర మైనార్టీ మోర్చా స్వచ్ఛభారత్ విభాగం కన్వీనర్ అమీనా**

హైదరాబాద్, వార్త మిర్రర్ : మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికలో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని బిజెపి రాష్ట్ర మైనార్టీ మోర్చా స్వచ్ఛభారత్ విభాగం కన్వీనర్ అమీనా ధీమా వ్యక్తం చేశారు. చండూరులో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నామినేషన్ దాఖాలు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమీనా మాట్లాడుతూ... నామినేషన్ కార్యక్రమానికి వేలాదిగా ప్రజలు తరలి రావడమే బిజెపి అభ్యర్థి విజయానికి సంకేతమని అన్నారు. మునుగోడు ఉప ఎన్నిక ధర్మానికి, అధర్మానికి జరుగుతున్న యుద్ధమని ఈ యుద్ధంలో ధర్మం వైపు ప్రజలు ఉంటారని అమీనా అన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడేందుకు మునుగోడు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అమీనా అన్నారు.



## స్వాములవారి లింగోటంలో కాంగ్రెస్ పార్టీ లో చేరికలు

చౌటుప్పల్ వార్త మిర్రర్: స్వాములవారి లింగోటం గ్రామంలో రేవంత్ రెడ్డి మీద అభిమానంతో కాంగ్రెస్ పార్టీ మీద ప్రేమతో ఈ రోజు మాజీ ఎంపీటీసీ బాతరాజు నాగయ్య ఆధ్వర్యంలో పులిగిల్ల బిక్షమయ్య,పులిగిల్ల ఇస్తారి,తుర్పింటి కిష్టయ్య కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది,ఈ కార్యక్రమంలో భీమిడి ప్రదీప్ జీ,చేవెల్లి వెంకటేష్,కుర్నాల వెంకటేష్,ఎర్ర విక్రమ్,బాతరాజు లింగస్వామి,చేవెల్లి శివ కృష్ణ,మైలారం రాములు, పెంటగారి స్వామి,తుర్పింటి రమేష్,బొగ్గుల ఇస్తారి,పులిగిళ్ళ లింగస్వామి,తుర్పింటి మల్లేష్, తుర్పింటి కృష్ణ,చేగురి శ్రీను,బొగ్గుల కిష్టయ్య,చింతపల్లి ముత్యాలు పాల్గొన్నారు

# మునుగోడు ఎన్నికలలో పాల్వాయి స్రవంతిని గెలిపిద్దాం: వి.హనుమంతరావు



చౌటుప్పల్ వార్త మిర్రర్: కెసిఆర్ ప్రభుత్వ విధానాలు ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. సోమవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యుల నడ్డి విరుస్తున్నాయని, నరేంద్ర మోడీ సంత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు,నల్ల ధనం తెచ్చి ఒక్కొక్కరి ఖాతాలో 15 లక్షలు వేస్తానని ఇచ్చిన హామీలు ఇప్పటికి ఎనిమిదేండ్లు గడుస్తున్నా నెరవేరలేదన్నారు. పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలు పెంచి, చివరికి చిన్న పిల్లలు తాగే పాలపై కూడా జీఎస్టీ విధించారని, మోడీ పాలన వల్ల పేద ప్రజలకు ప్రయోజనం ఏమి లేదని,కేవలం అదాని, అంబానీలు మాత్రమే బాగుపడ్డారని విమర్శించారు. మునుగోడులో గోవర్ధన్ రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని,ఆయన చేసిన అభివృద్ధిని కొనసాగించేందుకు పాల్వాయి స్రవంతిని గెలిపించాలని కోరారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ద్వారా వచ్చిన ఓటును అమ్ముకోకుకుండా నిజాయితీ గల కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి గెలిపిద్దామన్నారు. తెరాస ,బీజేపీ రెండు పార్టీలు ఒకటే కావున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతిని మునుగోడు ఉప ఎన్నికల్లో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, టిపిసిసి మాజీ సెక్రెటరీ జయప్రకాష్,ఐఎంటీయుసి జిల్లా అధ్యక్షులు బోయ రామచందర్,డీసీసీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, బూత్ అధ్యక్షుడు గట్టు వెంకటేష్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ వైన్స్ ఎమ్మార్పీ రేట్ల కన్నా అత్యధికంగా వసూలు



కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 10 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం లోని రఘుపతి పేట గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ వైన్స్ ఇష్టారాజ్యం ఎమ్మార్పీ రేట్ల కన్నా 20 శాతం అత్యధిక రేట్లతో మందు విక్రయాలు కల్వకుర్తి ఎక్సైజ్ శాఖ సీఐ. ఎస్సైలకు చెప్పిన భయపడేది లేదు అన్నా రాజకీయ నాయకుడుమాకు రాజకీయ బలం కూడా ఉంది ఎవరికి ఇచ్చే మామూలు వాళ్ళకి ఇచ్చాం మమ్మల్ని ఎవరు ఏమి చేయా లేరు అంటున్న వైన్స్ యజమాన్యంకల్వకుర్తి నియోజకవర్గం లోని రఘుపతి పేట గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ వైన్ షాప్ విచ్చలవిడిగా ఎమ్మార్పీ రేట్ల కన్నా ఎక్కువగా మధ్యాన్ని విక్రయిస్తున్నారని లింగసానిపల్లి. రఘుపతిపేట. గుండూర్. నడిగడ్డ. చెందిన ప్రజలు వైన్ షాప్ ముందు ఆందోళన చేపట్టారు. సిండికేట్ గా మారి అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. రేట్లు తగ్గించాలని నిర్వాహకులకు కోరిన పట్టించుకోవడంలేదని కల్వకుర్తి ఆప్కారి సీఐ ఎస్ఐలకు చెప్పిన భయపడేది లేదు అని చెప్తున్నాడని ప్రజలు అంటున్నారు. వివాదం పెరగడంతో రేణుక ఎల్లమ్మ వైన్స్ నిర్వాహకులు మూసి వెళ్లిపోయారు. లింగసాన్ పల్లి. రఘుపతి పేట. జాజాల. అన్నారం. నడిగడ్డ. గుండూరు. రామగిరి. గౌరారం. గ్రామ ప్రజలు తక్షణమే ఇలాంటి వైన్స్ పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు



# ఆందోల్ మైసమ్మ అమ్మవారికి పూజలు నిర్వహించిన కూసుకుంట్ల

చౌటుప్పల్, వార్త మిర్రర్: మునుగోడు నుంచి పోటీ చేసేందుకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు రుణపడి ఉంటానని టీ ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం మల్కాపురం గ్రామం లోని ఆందోల్ మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బం గా కుసుకుంట్ల మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని,మునుగోడులో ఆగిపోయిన అభివృద్ధి టీఆర్ఎస్ పార్టీతోనే ముందుకు సాగుతుందని తెలిపారు. గులాబీ జెండాను ఎగురవేసి అభివృద్ధికి పట్టం కట్టేందుకు మునుగోడు ప్రజలు అవకాశమివ్వాలని కోరారు. రాజగోపాల్ రెడ్డి అనే మోసకారిని ప్రజలు నమ్మరని,రాజగోపాల్ రెడ్డి కాంట్రాక్టులకు అమ్ముడు పోయాడని, మునుగోడు ప్రజలందరూ కారుగుర్తుపై ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి కృష్ణారెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, అధిక సంఖ్యలో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన GSR యువసేన జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్

## బహుమతులు అందజేసిన వర్కింగ్ ప్రెసిడెంట్ మార్కెటింగ్ డైరెక్టర్

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 10 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిని పులిగోని తండా లో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్లో విజేతలకు బహుమతులు అందజేసిన విజేతలకు జి.ఎస్.ఆర్ యువసేన నాయకులు తలకొండపల్లి బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుభాష్ ఆమనగల్లు పుల్గొనిపల్లి తాండ జి ఎస్ ఆర్ యువసేన ఆధ్వర్యంలో బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి సహకారం తో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. మొదటి బహుమతి మాల్ టీం 18000/-, రెండవ బహుమతి పుల్గొని పల్లి తాండ టీం 9000/- గెలుచుకున్నారు. ఈ టోర్ని లో దాదాపు 25 జట్లకు పైగా పాల్గొన్నాయి. విజేతలకు జి. ఎస్ ఆర్. యువసేన నాయకులు, తలకొండ పల్లి బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమల్ల సుభాష్ లు అందజేశారు. వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజం, అందరూ స్నేహ భావంతో మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, ఎంపీటీసీ సరిత పంతు



నాయక్, నాయకులు పాత్లావత్ సుమన్ నాయక్,కొమ్ము ప్రసాద్,రైసల్ నాయక్, కళ్యాణ్ నాయక్, నరేందర్, మల్లేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# శివుని ఆశీర్వాదాంతో స్రవంతి గెలుపు ఖాయం: కాంగ్రెస్ నాయకులు



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : శివుని ఆశీర్వాదాంతో పాల్వాయి స్రవంతి గెలుపు ఖాయమని కాంగ్రెస్ నాయకులు అన్నారు.మండల కేంద్రంలో సోమవారం రోజున మునుగోడు ఉప ఎన్నికలలో భాగంగా సంస్థాన్ నారాయణపురం ప్రాచీన శివాలయములో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి గెలిపించాలని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఇంటింటికి, దుకాణాలు తిరిగి ప్రచారాన్ని ప్రారంభించి చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గడ్డం మురళీధర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాసమల్ల యాదయ్య,ఎండి అక్బర్ అలీ,ఏపూరి సతీష్, రాచకొండ రమేష్ బాబు,రత్తుపల్లి యాదయ్య, చిలుకూరి అంజయ్య,మైలారం రాములు,గుత్తా రవీందర్ రెడ్డి, జక్కడి చంద్రారెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు కృష్ణ, చిలువేరు రమేష్,గుండమల్ల మల్లేష్, చిలువేరు నరసింహ, అందే నరేష్ యాదవ్, పులముని నరసింహ,గట్టు గోపాలు,చెరుకుపల్లి భాస్కర్, ఎండి ముస్తఫా ఖాన్ ,చిలువేరు శారద,ఏపూరి గోపాల్,కట్ట రాములు,బోయిని ఎట్టయ్య, మీనుగు గోపాలు,బలుగురి, శివ,బోయిని యాదయ్య,కిష్ట, దశరథ,ఎర్రోళ్ల లక్ష్మయ్య,ఎర్రోళ్ల లింగస్వామి చిలివేరు శంకర్ అబ్బానాగోని వంశీ తదితరులు పాల్గొన్నారు

# స్వాగత స్వప్నాలతో స్రవంతికి స్వాగతం పలికిన గిరిజనులు



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మండలంలోని డాకు తండా, కోర్ర తండా,చిల్లాపురం లచ్చమ్మ గూడెం,జనగాం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు అభ్యర్థి పాల్వాయి స్రవంతి,అలాగే మాజీ మంత్రి దామోదర్ రెడ్డి ఇన్చార్జి గంద్ర సత్యనారాయణ రావు చలమల కృష్ణారెడ్డిలతో కలసి గడపగడపకు తిరుగుతూ మహిలలు,గిరిజనులు స్వాగతం స్వప్నాలతో స్వాగతం పలికారు స్రవంతి కి . గాజులు బొట్టుపెట్టి ఆశీర్వదించారు. అనంతరం ఆమె గిరిజన కుటుంబాలల్లో ఇంటి ఇంటికి తిరిగి గిరిజనులతో గతంలో కాంగ్రెస్ పార్టీ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి చేసిన అభివృద్ధిని గుర్తు చేసుకుని గిరిజనులతో ముచ్చటించడం జరిగింది. గతంలో నా తండ్రి ని నమ్మకంతో గెలిపించిన మీరు ఈసారి నేను మునుగోడు ఉప ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆయన బిడ్డగా నన్ను మీరు ఓట్లు వేసి గెలిపిస్తారని మనోధైర్యంతో మీ ముందుకు వచ్చినందుకు నాపై నమ్మకంతో ఓటు వేసి మీ ఆడబిడ్డగా గెలిపించి అసెంబ్లీకి పంపుతారని ఆశిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గడ్డం మురళీధర్ రెడ్డి,మన్నే నరసింహా రెడ్డి,మెరుగు పెద్ద జంగయ్య,వంగూరు సత్తయ్య, గడ్డం శంకరయ్య, మునగాల రమణారెడ్డి, దంటిక నరసింహ, అశోక్ ,రాజేందర్ రెడ్డి ,షేక్ బడే సాబ్ ,అక్బర్,బాలకృష్ణ,సతీష్ తదితరులు పాల్గొన్నారు



# కొండ మల్లేపల్లిలో నూతన బహుళ విష్ణు కాంప్లెక్స్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

కొండ మల్లేపల్లి అక్టోబర్ 10 వార్త మిర్రర్ : దేవరకొండ నియోజకవర్గం లోని కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో సాగర్ రోడ్ లో నూతనంగా నిర్మించిన విష్ణు షాపింగ్ కాంప్లెక్స్ ను సోమవారం నాడు దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండమల్లేపల్లి లో ఇంతటి బహుళ నిర్మాణాన్ని చేపట్టిన యజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్య్రమానికి కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, మాజీ పీ ఏ సీ ఎస్ చైర్మన్ మాధవ రెడ్డి,వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, యన్ ఎస్ యు ఐ నాయకులు నేనవత్ కుమార్ నాయక్, ఖదీర్, యువజన కాంగ్రెస్ నాయకులు సేవ,మహేందర్,శంకర్,జగన్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పాత్రికేయుని జన్మదిన వేడుకలు

చౌటుప్పల్ వార్త మిర్రర్: చౌటుప్పల్ మండలానికి చెందిన డి ఎన్ బి దినపత్రిక పాత్రికేయులు ఆరుట్ల లింగస్వామి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ఎరసాని సతీష్(సూర్య),ఉదరి రాజు(వార్త మిర్రర్),సుధాకర్(వెలుతురు), ఉదరి మహేష్ (ప్రజాపాలన),టీ ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు చేవగొని వెంకటేష్ తదితరులు పాల్గొని లింగస్వామి కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు లింగస్వామి కలకాలం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జరుపుకోవాలని అన్నారు.




# గాంధీ భవన్ సమావేశంలో డాక్టర్ రవినాయక్

దేవరకొండ అక్టోబర్ 10 వార్త మిర్రర్ : భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ కి మద్దతు గా ఎటువంటి రాజకీయాల తో ప్రత్యక్ష సంబంధం లేని భావ సారూప్యత ఉన్న తెలంగాణ ప్రజాసంఘాలు తెలంగాణ భారత దేశం లో ఉన్న సమస్యలు, సామజిక, ఆర్థిక, రాజకీయ, ప్రాంతీయ, జాతి, కులం, మతం, మొదలైన సమస్యలు, పరిష్కార సూచనలు చేస్తూ రాహుల్ గాంధీభారత్ జోడో యాత్ర లో పాల్గొనడం సన్నాహక సమావేశం గాంధీ భవన్ లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో కొప్పుల రాజు, మధుయాష్కీ,ఎమ్మెల్యే భట్టి విక్రమార్క,యోగేంద్ర యాదవ్, శ్రీమతి నీలిమ కేడా తో పాటు దేవరకొండ కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ రవి నాయక్ పాల్గొన్నారు.

# కీ.శే.ఈడ్పుగంటి లక్ష్మీనారాయణ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



హుజూర్ నగర్ అక్టోబర్ 10 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్ నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలో బూరగడ్డ గ్రామ మాజీ సర్పంచ్ కీ.శే. ఈడ్పుగంటి లక్ష్మీనారాయణ 29 వ వర్ధంతి సందర్భంగా బూరుగడ్డ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు యరగాని బిక్షం, యరగాని నర్సింహారావు, గడ్డం నాగయ్య, బత్తిని వీరబాబు, యరగాని, గురవయ్య ఈడుపుగంటి రామకృష్ణ, పాండురంగారావు, సైదులు, సోమగాని లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు



# గొల్లకురుమల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి: క్యామ మల్లేశం

చౌటుప్పల్ వార్త మిర్రర్: ఈనెల 17 తేదీన ఇబ్రహీంపట్నంలో జరిగే గొల్ల కురుమల ఆత్మీయ సమ్మేళనాన్ని మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న గోల్లకురుమలు విజయవంతం చేయాలని రాష్ట్ర కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లేశం పిలుపునిచ్చారు. సోమవారం చౌటుప్పల్ మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గోల్లకురుమల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం కురుమ, జైపాల్ యాదవ్ హాజరవుతారని తెలిపారు. ఆత్మీయ సమ్మేళన సభ సన్నాహక కార్యక్రమాల ఏర్పాటు కోసం ఈనెల 11 వ తేదీన మునుగొడులోని సత్య ఫంక్షన్ హాల్లో జరిగే సమావేశానికి అందరు పాల్గొనాలని తెలియజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కురుమ యువత అధ్యక్షులు అరుణ్ కుమార్, రాష్ట్ర కురుమ యువ నాయకులు మంగ వెంకటేశం, జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు గుండెబోయిన అయోధ్య యాదవ్, వలిగొండ మార్కెట్ చైర్మన్ కొనుపురి కవిత, జిల్లా కురుమ సంఘం కోశాధికారి చిన్నం బాలరాజు, కురుమ యువత అధ్యక్షులు నారి మల్లేశం, సిపిఎం మున్సిపాలిటీ కార్యదర్శి బండారు నరసింహ, సర్పంచ్ బచ్చ రామకృష్ణ, జిఎంపిఎస్ మండల అధ్యక్షులు కొండ శ్రీశైలం, బొత్స ఐలయ్య, చిన్నం స్వామి, నారి బాలరాజు, బోడపట్ల బాలకృష్ణ, మలిగే బీరప్ప, చిన్నం శివశంకర్ పాల్గొన్నారు.

# దమ్ముంటే మునుగోడు నుంచి పోటీ చెయ్ కేసీఆర్

**దొంగ దెబ్బ తీసేందుకు సీఎం కేసీఆర్ కుట్రలు**

**రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించనున్న మునుగోడు ఉప ఎన్నిక**

**మునుగోడు బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**







( ఉప్పల వెంకటేష్, వార్త మిర్రర్ ప్రతినిధి )

కేసీఆర్ కు దమ్ముంటే మునుగోడు నుంచి పోటీ చేయాలని బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సవాల్ విసిరారు. మునుగోడు ఉప ఎన్నిక రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయిస్తుందని అన్నారు... నల్గొండ జిల్లా అంటే విప్లవాల ఖిల్లా అని చెప్పారు. మునుగోడు ఉప ఎన్నిక రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయిస్తుందని అన్నారు. నల్గొండ జిల్లా అంటే విప్లవాల ఖిల్లా అని చెప్పారు. తమను దొంగదెబ్బ తీసేందుకు సీఎం కేసీఆర్ కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. ఉప ఎన్నికలో నామినేషన్ వేసేందుకు పెద్ద ఎత్తున భాజపా కార్యకర్తలు, నేతలతో రాజగోపాల్ రెడ్డి వెళ్లారు.

**కాషాయ మయమైన చండూరు**
**దద్దరిల్లిన రాజగోపాల్ రెడ్డి నామినేషన్ ర్యాలీ..**

మునుగోడు లో ఉప ఎన్నికల బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నామినేషన్ దాఖలు చేయడానికి లక్షల మందితో భారీ ర్యాలీతో మునుగోడు నియోజకవర్గం మొత్తం ర్యాలీతో దద్దరిల్లడం జరిగింది. ఈ ర్యాలీలో అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతంగా చండూరు మండలానికి చేరుకొని నామినేషన్ దాఖలు చేయడానికి వెళ్లారు. ఆయన వెంట కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్,కిషన్ రెడ్డి, రాష్ట్ర బిజెపి వ్యవహారాల ఇన్చార్జులు సునీల్ బన్సన్, తరుణ్ చుద్, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్ మాజీ ఎంపీ వివేక్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, డీకే అరుణ, పార్టీ ముఖ్య నేతలు కలిసి చండూరులో నామినేషన్లు దాఖలు చేయడం జరిగింది అనంతరం మాట్లాడుతూ నామినేషన్ వేసింది నాకోసం కాదు మునుగోడు ప్రజలు అంటే మీకోసం వేశాను. అభివృద్ధి కోసం రాజీనామాతో బిజెపిలో చేరి మునుగోడు లో బిజెపి అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న మునుగోడు అభివృద్ధి కావాలంటే మునుగోడు లో బిజెపి జెండా ఎగరాలి కెసిఆర్ ని గద్దె దించాలంటే అది బిజెపితోనే సాధ్యమవుతుందన్నారు. పార్టీ మారానని ప్రజలు అనుకుంటరు. పార్టీ మారిందే మునుగోడు అభివృద్ధి కోసం మునుగోడు ప్రజల కోసం అన్నారు. సొంత లాభాల కోసం అమ్ముడుపోయే వ్యక్తినైతే మరోసారి మీ ముందుకు వచ్చి ఓట్లు ఎందుకు అడుగుతాను అని ఎద్దేవా చేశారు. కెసిఆర్ చెప్పే మాయ మాటలకు లొంగిపోకండి మునుగోడు గడ్డపై గెలిచిన కాంగ్రెస్ పార్టీ నుండి నేను బిజెపిలోకి పోతే అదే కాంగ్రెస్ నుండి ఎమ్మెల్యేలను కొనుక్కొని మరి పార్టీలోకి తీసుకొని వెళ్ళిన కేసీఅర్ కి అమ్ముడు పోయారన్నార్. నేను అమ్ముడు పోయానా ఆయన అమ్ముడు పోయాడా అని మునుగోడు ప్రజలకు ఆయన వివరించి. మీరంతా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖము చూసి ఓటు వేయకండి మునుగోడు అభివృద్ధి కావాలంటే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బిజెపి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు

## దేశం ఒక గొప్ప రాజకీయ నాయకుని కోల్పోయింది: ముద్ద గోని రామ్మోహన్ గౌడ్




హస్తినాపురం ఎల్బీనగర్ ( బిఆర్ఎస్) తెరాస పార్టీ ఇంచార్జ్ ముద్దగొని రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్ మృతికి సంతాపం తెలియజేస్తూ ములాయం సింగ్ యాదవ్ రాజకీయ జీవితం 8సార్లు ఎమ్మెల్యేగా మూడుసార్లు యూపీ సీఎం గా ప్రస్తుతం మోయిన్ పూరి ఎంపీగా కేంద్ర రక్షణ మంత్రిగా పనిచేసిన ఆయన దేశ రాజకీయాల్లో చక్రం తిప్పాడు ఇలాంటి మహానుభావుడు మృతి చెందడం దేశం ఒక గొప్ప రాజకీయ నాయకుని కోల్పోయిందని ఎల్బీనగర్ తెరాస పార్టీ ఇంచార్జ్ ముద్దగొని రామ్మోహన్ గౌడ్ తన సంతాపాన్ని తెలియజేశారు



## ఆర్థిక సహాయం అందించిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : మండలంలోని జనగాం గ్రామానికి చెందిన నర్రా వెంకన్న తనయుడు నర్ర సత్యనారాయణ ఆదివారం రాత్రి మృతి చెందారు. సోమవారం టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కత్తుల లక్ష్మయ్య వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, పవిత్ర ఆత్మకు శా%శీ%తి చేకూరాలని ఆశిస్తూ,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతినీ తెలియజేస్తూ కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సహకారంతో అందించిన 10.000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనగాం టిఆర్ఎస్ గ్రామ శాఖ ఎదటి తిరుమలేష్,మండల అధికార ప్రతినిధి గడ్డం ముత్యాలు, టిఆర్ఎస్ యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి గడ్డం నరేష్, గ్రామ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజయ్య, వార్డు సభ్యులు మంచాల ఏసు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మంచాల కిష్టయ్య, మంచాల శేఖర్, వెంకటయ్య,టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## మునుగోడులో ధనికులకు పేదలకు జరిగే ఉద్యమానికే డిఎస్పీ పోటీ

**డిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ మహారాజ్..**
**డిఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గణేష్ మహరాజ్..**



సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : మునుగోడు లో జరిగేది ధనికులకు పేదలకు మధ్య జరిగే ఉద్యమం 90 శాతం ఉన్న పేదలను కాదనీ పది శాతం ఉన్న అగ్ర వర్గాలకే మళ్లీ మునుగోడులో మూడు పార్టీలు ప్రాధాన్యత కల్పించడం ఎంత వరకు న్యాయమని డీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గ ప్రసాద్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు గణేష్ మహరాజ్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం దళిత శక్తి పోగ్రాం(డీఎస్పీ) సమావేశంలో స్వతంత్ర అభ్యర్థిగా పుట్టపాక గ్రామానికి చెందిన ఏర్పుల గాలయ్యను ప్రకటిస్తూ ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో ధనమున్న వ్యక్తులకు భూస్వాములకే రాజకీయంగా ప్రాధాన్యత కల్పిస్తున్నారని విమర్శించారు. అధిక శాతం ఉన్న ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలను ఓటర్లుగానే చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలంతా ఏకమై అగ్రకుల నాయకులను ఓడించి డీఎస్పీ నిలబెట్టిన అభ్యర్థిని నిలబడే నైతిక హక్కు లేదని ధ్వజమెత్తారు. గెలిపించాలని కోరారు. అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగం ప్రకారం 10 శాతం ఉన్న అగ్రకుల నాయకులకు మునుగోడులో పేదలంతా రాజ్యాధికారం వైపు సాగాలని పిలుపునిచ్చారు. పేదల పార్టీలు అని చెప్పు కునే కమ్యూనిస్టులు సైతం డబ్బు రాజకీయాలు చేయడం బాధకరం అన్నారు. ఆకలిని చంపుకోనైనా ఆత్మగౌరవం కోసం మునుగోడులు డీఎస్పీ జెండా ఎగరవేస్తామని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుమన్,అశోక్,అబ్దుల్ రెహమాన్, శ్రీకాంత్, ప్రేమ్ కుమార్, యాదాద్రి జిల్లా అధ్యక్షులు నరేందర్, నల్గొండ జిల్లా అధ్యక్షులు సైదులు,రాంబాబు,లింగస్వామీ,శ్రీను,నర్సింగ్,వెంకన్న,సంజీవ,గిరి,స్వామి, సాయి, అంజి,నరేష్, రమేష్, జగన్,రాజు, మండల కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాల్లోకి అడుగుపెట్టబోతున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి




కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 10 : కల్వకుర్తి నియోజకవర్గం కల్వకుర్తి రాజకీయాల్లో త్వరలోనే సంచలన మార్పులు చోటు చేసుకోబోతున్నాయి. నియోజకవర్గ పరిధిలో ఏళ్లకాలంగా అపరిష్కృతంగా ఉన్న చాలా సమస్యలకు త్వరలోనే పరిష్కారం దక్కనుంది ప్రస్తుతం కల్వకుర్తి ప్రాంతంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేరు మారు మ్రోగుతోంది. ఈ ప్రాంత యువత సుంకి రెడ్డి వైపు అడుగులు వేస్తున్నారు. అమెరికా వారసత్వాన్ని వదులుకొని పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవడానికి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్వదేశానికి తిరిగి వచ్చి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. విద్య, వైద్యం, స్వయం ఉపాధి, మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా రాఘవేందర్ రెడ్డి దూసుకుపోతున్నారు. ఏళ్లకాలంగా గ్రామీణ ప్రాంతాలకు రహదారులు లేక రవాణా సౌకర్యాలు అంతంత మాత్రమే.. ప్రస్తుతం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పల్లె, తండ అని తేడా లేకుండా గ్రామస్తుల కోరిక మేరకు సీసీ రోడ్లు నిర్మిస్తూ ఆయా గ్రామాల ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుంటున్నారు. ఏళ్లకాలంగా శిథిలావస్థలో ఉన్న ఎన్నో దేవాలయాలకు విరాళాలు ప్రకటించి దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. గ్రామాల్లో వివిధ కారణాలవల్ల చనిపోయిన మృతుల కుటుంబాలకు అదేవిధంగా ఆయా ప్రమాదాల్లో గాయపడిన వారికి ఆర్థిక సహాయం అందిస్తూ బాధిత కుటుంబాలకు చేదోడు వాదోడుగా నిలుస్తున్నారు. ఈ ప్రాంత పేద ప్రజల బతుకుల్లో త్వరలోనే కొత్త వెలుగులు రాబోతున్నాయి. ఏది ఏమైనా రాజకీయాల్లో కొత్తవారికి అవకాశం ఇస్తేనే ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని పలువులు మేధావులు చర్చించుకుంటున్నారు



## ఫన్, సీరియస్ ట్రాక్‌తో శివకార్తికేయన్ ప్రిన్స్ ట్రైలర్..వీడియో

కోలీవుడ్ యాక్టర్ శివకార్తికేయన్ నటిస్తున్న తాజా చిత్రం ప్రిన్స్ జాతిరత్నాలు ఫేం అనుదీప్ కేవీ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో ఉక్రెయిన్ భామ మరినా ర్యాబొశప్క హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవుతోంది. తాజాగా మేకర్స్ ట్రైలర్‌ను లాంఛ్ చేశారు. ఫన్, సీరియస్ ట్రాక్‌తో కులం, మతం కోసం ఇంకా కొట్టుకుంటున్నారేంట్రా..మనందరికీ ఒకటే రక్తం రా అనే డైలాగ్స్ తో మొదలైంది ట్రైలర్. శివకార్తికేయన్ టీచర్‌గా పనిచేస్తున్నస్కూల్‌లోనే హీరోయిన్ కూడా టీచర్‌గా చేరుతుంది. స్కూల్ జర్నీ టైంలో హీరోను ఇష్టపడుతుంది. అక్కడే అస్సలు సమస్య మొదలవుతుంది. ఒక ఇండియన్..ఒక బ్రిటీష్ అమ్మాయిని ప్రేమించడాన్ని స్థానికంగా ఉండేవారు అభ్యంతర వ్యక్తం చేస్తారు. ఈ క్రమంలో ఇద్దరి ప్రేమ ప్రయాణం ఎలాంటి మలుపులు తిరిగిందనేది ట్రైలర్‌లో సస్పెన్స్‌లో పెడుతూ..సినిమాపై క్యూరియాసిటీని పెంచుతున్నాడు అనుదీప్ కేవీ. ఈ చిత్రంలో సత్యరాజ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఫన్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పీ, సురేశ్ ప్రొడక్షన్స్, శాంతి టాకీస్ బ్యానర్లపై సునీల్ నారంగ్, పీ రామ్మోహన్ రావు, సురేశ్ బాబు సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. శివకార్తికేయన్‌కు మొదటి తెలుగు స్ట్రెయిట్ సినిమా ఇదే. ప్రిన్స్‌కు ఎస్ థమన్ మ్యూజిక్ డైరెక్టర్.



## అడ్వెంచర్ మూవీలా అన్‌స్టాపబుల్ ట్రైలర్..

తెలుగు సినీ ఇండస్ట్రీలోకి బడా ఫ్యామిలీ బ్యాగ్రౌండ్‌తో వచ్చినా.. తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్‌తో సుదీర్ఘ కాలంగా హవాను చూపిస్తూ సత్తా చాటుతోన్నారు నటసింహా నందమూరి బాలకృష్ణ. హీరోగా ఇప్పటికే ఎన్నో ప్రయోగాలు చేసి సక్సెస్ అయిన ఆయన.. మిగిలిన రంగాల్లో కూడా తనదైన మార్కును చూపిస్తూ దూసుకుపోతోన్నారు. ఈ క్రమంలోనే కొన్ని నెలల క్రితమే తెలుగు ఓటీటీ సంస్థ ఆహాలో %ఖఅర్శీజూజ్ఞుఎశ్రీవ షఙ్ష్ర చీదీఖ ా్తష్ఠశీష% అనే షోను హోస్ట్ చేసి ప్రేక్షకులను అలరించారు. ఇప్పుడు ఇదే షో రెండో సీజన్‌తో రాబోతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా బాలయ్య షో నుంచి అఫీషియల్ ట్రైలర్ విడుదలైంది. ఏమాత్రం ఆలస్యం చేయకుండా దాన్ని మీరే చూసేయండి మరి!

**అఖండ హిట్.. రెండు మూవీలు**

గత ఏడాది 'అఖండ' అనే సినిమాతో నందమూరి బాలకృష్ణ మరోసారి హిట్ ట్రాక్ ఎక్కారు. ఇదే ఉత్సాహంతో ఫ్యూచర్ ప్రాజెక్టులను లైన్‌లో పెట్టుకుంటున్నారు. ఈ క్రమంలోనే గోపీచంద్ మలినేనితో సినిమా చేస్తున్నారు. ఇది పట్టాలపై ఉండగానే అనిల్ రావిపూడితో సినిమాను ప్రకటించారు. ఇలా గతంలో కంటే రెట్టించిన ఉత్సాహంతో మూవీలను చేస్తూ వస్తున్నారయన.

## తెలుగులో వస్తున్న 'కాంతారా'



ఇటీవల కన్నడంలో విడుదలైన 'కాంతారా' చిత్రం బాక్సాఫీస్ వద్ద సంచలనాల్ని సృష్టిస్తున్నది. దక్షిణ కన్నడ గ్రామీణ వాతావరణాన్ని, సంస్కృతిని కళ్లకు కడుతూ అటవీ నేపథ్య కథాంశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. స్వీయ దర్శకత్వంలో రిషబ్‌శెట్టి కథానాయకుడిగా నటిస్తూ ఈ చిత్రాన్ని రూపొందించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ హొంబలే ఫిల్మ్స్ ఈ చిత్రాన్ని నిర్మించింది. ఈ సినిమా తెలుగు థియేట్రికల్ హక్కుల్ని అగ్ర నిర్మాత అల్లు అరవింద్ సొంతం చేసుకున్నారు. గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా 'కాంతారా' తెలుగు అనువాదం ఈ నెల 15న ప్రేక్షకుల ముందుకురానుంది. "కాంతారా' అంటే సంస్కృతంలో అడవి అని అర్థం. ప్రేమను చూపిస్తే అంతకు మించిన ప్రేమను, విధ్వంసం సృష్టిస్తే అంతకంటే ఎక్కువ విధ్వంసాన్ని తిరిగి ఇవ్వడం అడవి తల్లి నైజం. ఈ అంశాన్ని చర్చిస్తూ ఎమోషనల్‌గా సాగే సినిమా ఇది' అని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: అరవింద్ ఎస్ కశ్యప్, సంగీతం: అజనీష్ లోకనాథ్, నిర్మాత: కిరగందూర్, దర్శకత్వం: రిషబ్ శెట్టి.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038